"ఇప్పుడు మనస్నేహం ఇచ్చిపుచ్చుకోవటాలకే పట్టింపు లోదిగింది. కనుక ఈడబ్బు నిర్మొహమాటంగా నీదే." అన్నాడు రామయ్యరుక్మయ్య చేతిలో బలవంతంగా నోట్లు ఉంచుతూ. రుక్మయ్య దిగాలుపడి...

# గుణపాఠం

కె. సుబ్రహ్మణ్యం





"అతడి వంద రూపాయలు అతడికే పారేసా. ముష్ఠిరూపాయ లెవరిక్కావాలి" అంటూ రుసరుసలాడాడు రుక్మయ్య

"అదికాదు బావా! ఎంత చిన్న మొత్తమైనా అవసరానికొస్తుంది వాళ్ళు డబ్బు వాళ్ళు కళ్ళ కదుకుంటారు"—నచ్చ చెబుతోన్న ధోరణిలో అన్నాడు బావతో సుందరం

"నీకు తెలీదు లేవోయ్! మా స్నేహం ఇప్పటిదికాదు నేను బిల్డింగు కంట్రాక్టుల్లో విరివిగా సంపాయించే రోజుల్లో వీళ్ళందరికీ అప్పలిచ్చినవాణ్నే ఏదో ఇతర్ని అడగట మెందుకన్న అభిమానంతో, పాతమిత్రుడుకదా అని రామయ్య వద్ద వంద బదులు తీసుకున్నా నాకు అవసరం కొద్దీ కదూ తీసుకుంట?"

"నిజమే బావా! కాని—ఆర్నెల్లు అయిందని—"

"నీతో రామయ్య అన్నాడా? అయినా, తెలీక అడుగుతాను, మా కిద్దరికీ సంబంధించిన విషయాల్లో నిన్నెవరు జోక్యం కలిగించుకోమన్నారయ్యా?"

"రామయ్యగారే కబురు పంపారనుకో బావా!"

"ఏమిటీ! రామయ్య కళ్ళు నెత్తిమీదికొచ్చి వట్టున్నయ్యే"

"రామయ్యగారు నాతో అనలేదనుకో బావా! ఆయన కొడుకు చంద్రం—"

"అనుకో — గినుకో" అని బావమరిదిని అనుకరిస్తూ రుక్మయ్య అన్నాడు "చూడు సుందరం! ఆ కుర్రకుంకకి ఎంత కావరం నీతో చెప్పి పంపుతాడా!"

రుక్మయ్య కళ్ళు కొట్టొచ్చినట్టు చూసాయ్ 'ఇదేమి కర్మంరా బాబూ! ఏదో బావయింటికొచ్చి ఈ మాట ఎందుకు చెప్పానా!" అని తనలో వాపోయినాడు సుందరం

సుందరం బావతో భోజనానికి కూచున్నాడు. అయినా బావ మాట్లాడలేదు రుక్మయ్య భార్య రంగమ్మ వడ్డిస్తూ ఇదంతా గమనిస్తూనేఉంది. రుక్మయ్య అసలే ముక్కోపి తనేమైనా మాట్లాడితే తమ్ముడి సమక్షంలో తనకు వడ్డింపులు తప్పవు అని భయపడి నోరు మూసుకుంది


ఎండాకాలం. ఇద్దరికీ సావిట్లో చెరో మంచం, వక్కా అమర్చింది రుక్మయ్య పని ఉన్నట్టు తలూపి బైటికి వెళ్ళబోతుంటే, సుందరానికి వినిపించని స్థాయిలో "ఏమండీ! మా సుందరంతో ఏమైనా పేచీ వచ్చిందా?" అని అడిగింది రంగమ్మ

"ఆ—అంతా పేచీయే ఈ రోజుల్లో కుర్రాళ్ళకి కొమ్ములు బారెడు పుట్టకొస్తున్నాయ్ పెద్దల గౌరవం మంట గలిపే రోజులివి!" అంటూ చుట్ట వెలిగించుకుంటూ వెళ్ళాడు రుక్మయ్య

ఇంతలో రంగమ్మ సావిట్లోకి వచ్చి—"ఒరేయ్ సుందరం! బావతో ఏమైనా అన్నావా?" అంది ఆదుర్దాగా

"బావతో అసందర్భంగా ఏమీ అనలేదు అక్కయ్యా! ఆయన కంతలేసి కోపమైతే ఎలాగా? నేనూ కోపిష్ఠినేకాని నిన్ను చూసి—" చటుక్కున ఆపి, అనరాని మాట అన్నానే అని మదనపడ్డాడు సుందరం

"అది సరేగాని, జరిగిం దేమిటిరా?"



నన్‌జన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.



సుఖజీవిత సేవ


భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహానివారణ సూశె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

6/22, మేల్‌మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ . సికిందరాబాదు

**PAKCO** పాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)

Phone: 3617 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.


# గుణపాఠం

"బావకీ రామయ్యగారికీ పాతస్నేహమట. నా కింతకుముందు ఆ సంగతి తెలీదనుకో. వాళ్ళ గొడవలు అంతకన్నా తెలీవు. రామయ్యగారి కొడుకు నేనూ ఒక్క కాలేజీలోనే చదివాం. ఏదో స్నేహితుడి మాట కాదనలేక బావతో ఒక్క ముక్క చెప్పానంతే. దాంతో తారా మండలానికి ఎగిరిపడ్డాడు. ఇది న్యాయమేనంటావా?"

"అవును. జ్ఞాపక మొచ్చిందిరా. రామయ్యగారికి నగరానికి బదిలీ అయిందికదూ. రెండో కూతురు వసంతకేమైనా సమంధాలొస్తున్నయ్యా?" అని ఆసక్తితో అడిగింది రంగమ్మ అసలు విషయం మరిచిపోయి.

"ఆఁ—ఏం సంబంధాలొస్తున్నయ్యో నాకేమి తెలుస్తుంది? ఎవరి కుటుంబం గొడవలు వాళ్ళవి. నాకు వాళ్ళ అబ్బాయితో స్నేహం గాని,"

"అన్నట్టు—అసలు జరిగిందేమిటిరా సుందరం!"

"రామయ్యగారికి బావ ఏదో డబ్బు ఇవ్వాలిటతో"

"ఎంతేమిటి?"

"వంద రూపాయలు."

"ఓస్! మీ బావ అలాంటి వంద లెన్నో బదులిచ్చి పాయపడ్డారు, అయిన వాళ్ళకీ, కానివాళ్ళకీ. ఇప్పు డేముందిలే — ఇల్లు తప్ప. ఉన్న రెండెకరాల పొలం తాకట్టులోనే ఉంది. సంవత్సరం నుంచి కంట్రాక్టులు లేవు. జాగర్త పడితే ఈ పొలమైనా దక్కేది. వడ్డీ ఎంతకాలం కడతాం. పొలం అమ్మేద్దామనుకుంటున్నారు మీ బావ" అంది కన్నీళ్ళు చెంగుతో ఒత్తుకుంటూ రంగమ్మ.

"బావ సంపాదన నే నెరుగనా అక్కయ్యా! కాని — రామయ్యగారు స్నేహం పాటించి అడగలేకపోతున్నారు. చంద్రం వాళ్ళనాన్నకి నచ్చజెప్పి నే నిటు బైలుదేరుతుంటే బావని అడిగి కనుక్కోమన్నాడు. ఇదీ తప్పేనా?"

"ఆ రామయ్యగారికి మీ బావ ఎన్నిమాట్లు అప్పివ్వలేదూ. ఆయనే స్వయంగా అడక్క కుర్రాడిచేత కబురు పెట్టటం మీ బావ గౌరవానికి లోటు కాదా?"

"అసలు అప్పుగా యిచ్చిన డబ్బు రామయ్యగారిదికాదు. బావ నగరానికేవో కంట్రాక్టుల పనికోసంవెళ్ళి ఆయన్ని రెండొందలు బదులడిగాడట. ఆయన దగ్గిర అప్పుడు ఎర్రని ఏగాని లేక, చంద్రానికి వ్యాసరచన పోటీలో వచ్చిన వంద రూపాయల్ని సర్దివారుట"

"ఓ—అలాగా!" అంటూ విస్తుపోయింది రంగమ్మ "మరి ఈమాట బావతో ఎందుకు చెప్పావుకావు?"

"ఆయన చిటపటలాడుతూ నన్ను చెప్పనియ్యందే" అంటూ విసుక్కున్నాడు సుందరం

మరునాడు ఊరిలో పనులు చూసుకొని నగరానికి రైలెక్కాడు సుందరం సుందరం వెళ్ళంగానే రంగమ్మ సుందరం చెప్పింది భర్త చెవిన వేసింది. అయినా రుక్మయ్యకి కోపం తగ్గలేదు.

"అయితేనేం? రామయ్యదే డబ్బు అనుకుని బదులు పుచ్చుకున్నానుగాని ఆ కుర్రాడిది అని

తెలిస్తే అప్పుడే గిరాటేసిఉందును ఇంతకీ ఎవరి డబ్బు అన్నది ప్రధానంకాదు నేను తీసుకుంది రామయ్య దగ్గిర కాబట్టి ఇతరులెవ్వరికీ దీంట్లో ప్రమేయంలేదు. ఈ కుర్రాళ్ళముందు లోకువైపోయ్యానా?"

ఆలోచిస్తుంటే రంగమ్మ కెటూ పాలుపోవటం లేదు తమ్ముడు సుందరం, పాపం! స్నేహం పాటించి చంద్రం తరపున డబ్బు విషయం ఎత్తాడు కాని తప్పు లేదే ఇందులో! తన డబ్బు కనుక చంద్రానికి ఆతాపత్రయముండటం అనుచితంకాదు స్నేహితుణ్ని తనే అడగలేక, మర్యాదగా కొడుకు ద్వారా అడిగించారు రామయ్యగారు! మరి తప్పు తన భర్తదేనా?కాదు—కాదు—ఆయన రామయ్యగారినే స్వయంగా అడిగి బదులు తీసుకున్నారు అంతమాత్రాన ఆయన్ని అర్భకుడైన చంద్రం—అదీ సుందరం ద్వారా డబ్బుకి కబురు పెట్టటం ఆయన గౌరవమర్యాదలకు భంగం కలిగించటమే కుర్రాళ్ళ దృష్టిలో ఆయన లోకువ కారూ? వేలకొద్దీ రూపాయలను కళ్ళ జూసిన ఆయనకి ఈ వంద రూపాయల అరువు ఎన్ని తలవంపులు తెచ్చింది!

వారంరోజులు తిరగకముందే డబ్బు పుచ్చుకొని నగరానికి ప్రయాణమైనాడు, రుక్మయ్య వెళ్ళేముందర—"నా మాటవిని రామయ్యగారితో తగాదా పెట్టుకోకండీ!" అంటూ ప్రాధేయపడింది రంగమ్మ

"మాద్దాం" అన్నాడు వ్యంగ్య ధోరణిలో నవ్వుతూ రుక్మయ్య.

నగరంలో తెల్లవారు జామున రైలుదిగి హడావుడిగా సుందరం ఇంటికెళ్ళాడు రుక్మయ్య బావ ఆకస్మిక ఆగమనంతో అప్పుడే నిద్రలేచి బద్ధకంగా ఒళ్లు విరుచుకుంటున్న సుందరం ఆశ్చర్యపడ్డాడు పరామర్శలైనాక స్నానానికి నీళ్ళుతోడి—"రండి అన్నయ్యగారూ! స్నానం చేద్దురుగాని" అన్నది సుందరం భార్య

"నా కిప్పుడు స్నానం అఖ్కర్లేదమ్మా! బరుగురు పనులున్నాయి" అంటూ "రుక్మయ్య సుందరంవైపు తిరిగి—" ఏమోయ్! రామయ్య ఇంటికెళ్దాంపద" అన్నాడు

"అదేమిబావా! ఇంతపొద్దున్నే! కాఫీ టిఫిన్లు కానిచ్చి వెళ్ళవచ్చునుగా."

"అలా వీల్లేదు తక్షణం మనం వెళ్ళాల్సిందే" అన్నాడు ఆత్రుతగా రుక్మయ్య

"నేనెందుకులే రావటం! మీ గొడవల్లో ఇరుక్కోవటం తప్ప" అన్నాడు సంకోచిస్తూ సుందరం.

"కబుర్లకేం, చప్పున బైలుదేరవయ్యా"

ఇక తప్పదురా, అనుకుంటూ రుక్మయ్యవెంట రామయ్య ఇంటికెళ్ళాడు సుందరం రామయ్య నగరంలోని ఒక హైస్కూలుకి హెడ్‌మేస్టరుగా మూడొందలు తెచ్చుకుంటున్నాడు ఆస్తిపాస్తులు లేకపోయినా, పెద్ద కొడుకు చంద్రం సంపాయించి తెచ్చే వంద రూపాయల ఆసరాతో, గుట్టుగా వెట్టుకొస్తున్న సంసారం రామయ్యది పెద్ద కూతురి పెళ్ళి చేశాడు ఇంకో అమ్మాయి వివాహ సమస్య ఉండనేఉంది చిన్నబ్బాయి కాలేజీలో చదువుకుంటున్నాడు.

ఇంటి వసారాలో కూచొని పేపరు తిరగేస్తు

(59-వ పేజీ చూడండి)

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

# వార్తాపత్రికల నెదుర్కొంటున్న
# క్లిష్ట పరిస్థితి

ప్రస్తుతము దేశములో న్యూస్‌ప్రింట్ కొరత విపరీతముగా వున్నందున అనేక పత్రికలు మూతపడే ప్రమాదపరిస్థితి ఏర్పడిన విషయాన్ని ప్రజానీకమునకు ఎరుకపరచవలసిన విధి మాపైన వున్నది.

రూపాయికొరతాలో వార్తాపత్రికలకు లైసెన్సుల మీద న్యూస్‌ప్రింట్ (పత్రికల కాగితము)ను సక్రమముగా అందజేయుటకు గాను కేంద్ర వాణిజ్య మంత్రిత్వము అవసరమైనచర్యలేమీ తీసుకొనలేదు. సిపామిల్లు సరకు సరఫరా చేసే స్థితిలో లేనప్పుడు కూడా నేపా న్యూస్‌ప్రింట్ తెప్పించుకొనుటకు పత్రికలకు అనుమతి పత్రాలు జారీచేశారు. వర్తమాన లైసెన్సింగ్ కాలానికి లైసెన్సు జారీచేయటంలో కూడా మంత్రివర్గము తరపున చాలా ఆలస్యము జరిగింది. ఇటువంటి అత్యావసర పరిస్థితిని ఎదుర్కొనుటకు గాను దేశములో న్యూస్‌ప్రింట్ నిల్వ లేనందున వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న పరిస్థితి చాల తీవ్రంగా వుంది.

*[ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీచే జారీచేయబడి జాతీయ శ్రేయస్సు దృష్ట్యా ఈ పత్రికచే ప్రకటితమైనది]*

ళ్ళాడు రామయ్య రుక్మయ్యనిచూసి కూచోపెట్టి కుశలప్రశ్నలు వేస్తూ కాఫీకి ఇంట్లో వాళ్ళని కేకే శాడు రామయ్య సుందరం మొహమాటపడుతూ బావ పక్కన కూచున్నాడు సందడివిని లోనుంచి చంద్రంవచ్చి, రుక్మయ్యకి నమస్కారంపెట్టి సుందరం పక్కన కూచున్నాడు చంద్రంచెల్లి 'ట్రే' లో నాలుగు కప్పుల కాఫీ తెచ్చిపెట్టి వెళ్ళింది

"కాఫీ పుచ్చుకో రుక్మయ్యా!" అన్నాడు రామయ్య

"నేను కాఫీ పుచ్చుకోను" అన్నాడు తడుము కోకుండా రుక్మయ్య తాగబోతున్న కప్పుల్ని కిందికి దించి రుక్మయ్యవైపు విడ్డూరంగా చూశారు చంద్రం, సుందరం ఏదో ఘర్షణ తప్పదని సుందరానికి భయంగానే ఉంది

"ఏమిటి విశేషం? అలవాటు తప్పిందా?" అని రామయ్య ప్రశ్న.

"బావకి కాఫీ యిష్టమేనండీ!" అన్నాడు పూరు కోలేక సుందరం

"మరి కాఫీ పుచ్చుకోవేమయ్యా?" అని రెట్టిం చి అడిగాడు రామయ్య.

రుక్మయ్య సుందరం కళ్ళలోకి సూటిగా చూస్తూ—

"ఏమోయ్ సుందరం! నేను పొద్దుణ్ణించి మీ యింట్లో వచ్చి మంచి నీళ్ళయినా ముట్టానా? చెప్పరాదూ ఆయనకి?" అన్నాడు

సుందరం బెంబేలుపడిపోయాడు ఏమిటి కథ? అన్నట్లు సుందరాన్ని చంద్రం కళ్ళు అడిగాయి

"ఒంట్లో బాగుంటంలేదా రుక్మయ్యా!" అన్నాడు జాలిగా రామయ్య

"దుక్కలా ఉన్నాను. నేను అనుకొన్న పని పూర్తి య్యేవరకూ కాఫీలు ముట్టదలుచుకోలేదు. అన్నట్టు రామయ్యా! నీ వంద రూపాయ లివిగోనయ్యా!" అంటూ జేబులోనుండి పది పదిరూపాయల నోట్లు తీసాడు రుక్మయ్య

"ఇదేమి రుక్మయ్యా! నేను డబ్బు విషయంలో నిన్ను బలవంతం చెయ్యలేదే!" అని చిన్నబుచ్చు కున్నాడు రామయ్య

"ఓహో! డబ్బు అడిగింది నీ కొడుకు—కాదు—సుందరం! అయితే, నేను డబ్బు ఎగేస్తానేకదూ నువ్వు అంత అర్జంటుగా మా సుందరంతో కబురు పెట్టించావ్ పట్టవయ్యా నీ డబ్బూ— దణ్ణం!"

రామయ్య ఈ ఆకస్మిక సంఘటనతో నోరు మెదపలేదు చంద్రంమటుకు తొణక్కుండా తన నాన్నని ఉద్దేశించి—"అవును నాన్నా! దీంట్లో తప్పేమున్నది? ఆయనకు వీలుగాఉంటే డబ్బు సర్దమని సుందరంతో చెప్పాను ఆయన్ని ఏ విధం గానూ నేను అగౌరవపరచలేదు డబ్బు అవసరం కాబట్టి అడిగాం అయినా రుక్మయ్యగారికి అంత ఆగ్రహం పనికిరాదని చెప్పండి" అన్నాడు ఆవే శంతో "అలాగా, సరే! ఇదిగో నీ డబ్బు నీకే ముట్ట చెపుతున్నాను రామయ్యా! మన విషయాల్లో జోక్యం కలిగించుకునేందు కెవరయ్యా వీళ్ళు?"

"ఏదో పోనీయ్ రుక్మయ్యా! అంత పట్టింపు వద్దు. నా మాటవిని—కాఫీ చల్లారిపోతోంది —

# గుణపాఠం

(11 వ పేజీ తరువాయి)

"నేను కాఫీకోసం రాలేదు నువ్వు ఖచ్చితంగా నన్నే డబ్బు అడక్కపోవటం నీ పొరపాటు నీ కొడుకు ఎంతకయినా తగుదునని పెద్దవాళ్ళ మర్యాద పాటించకుండా నా బావ మరిదితో అడిగిస్తాడా? నే వెళ్తున్నా. ఎవరి కొడుకుల్ని వాళ్ళు సమర్థి స్తారేకాని పాతస్నేహాల్ని ఖాతరు చేస్తారా?" అంటూ రెచ్చిపోయి రుక్మయ్య లేచాడు రామయ్య ఇది సహించలేకపోయాడు

"రుక్మయ్యా! ఆగు! ఈ డబ్బు వాపసు తీసుకో నా కవసరంలేదు"

"ఏం, అప్పుడే అవసరం తీరిందా? నే చస్తే ముట్టుకోను ఆ డబ్బు" అన్నాడు, టేబిల్పైపడి గాలికి రెపరెపలాడుతున్న నోట్లవంక వేలుచూపుతూ రుక్మయ్య

"నేను చెప్పేది కూడా వినవయ్యా! నీ డబ్బు నా కక్కర్లేదు"

రుక్మయ్యకు అర్థం కాలేదు వంద రూపా యల నోట్లు గుప్పిట్లో తీసుకొని బలవంతంగా రుక్మయ్య చేతిలో పెడుతూ అన్నాడు రామయ్య "రుక్మయ్యా! ఇది నా డబ్బుకాదు నీది సంవత్సరం క్రితం నా కుమార్తె పెళ్ళి సందర్భంలో వంద రూపాయలు కానుకగా చదివించావు జ్ఞాపకముంది కదూ అది అటుంచి, మన స్నేహానికి చిహ్నంగా నేనేమీ ఇవ్వలేకపోయాను ఇప్పుడు మన స్నేహం ఇచ్చి పుచ్చుకోవటాలనే పట్టింపులో దిగింది కనుక ఈ డబ్బు నిర్మొహమాటంగా నీదే నాకెలాంటి హక్కులేదు"

రామయ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయ్ రుక్మయ్య దిగాలు పడిపోయి రామయ్యని కౌగిలించుకొని

"రామయ్యా! నన్ను మన్నించవూ?" అన్నాడు. రామయ్య శాంతం వహించాడు కాని రుక్మయ్య ఎంత బలవంతం పెట్టినా డబ్బు వాపసు తీసుకో లేదు

ఆనాటి సాయంకాలం స్టేషనులో రైలెక్కు తూ, కూడా ఉన్న సుందరంతో అన్నాడు రుక్మయ్య "చూడవోయ్ సుందరం! ఈ వంద రూపాయలతో గట్టి చిక్కు వచ్చిపడిందోయ్. నువ్వీ మాత్రం సాయం చేయాలోయ్ ఈ రూపాయల్ని నామాటగా చంద్రం చేతిలో పెట్టు బాబూ!"

సుందరం బెదిరిపోయి దూరంగా తొలగుతూ—

"నువ్వేమైనా అనుబావా! నీ గొడవల్లో మటుకు నేను దిగతలుచుకోలేదు. చంద్రం అసలే నేనంటే మండిపడిపోతున్నాడు. నువ్వే ఈ డబ్బు పంపించే ఏర్పాటు చెయ్యరాదా?" అన్నాడు.

ముక్కోపి రుక్మయ్య బావమరదిని చురచుర చూస్తూ "నువ్వింత అప్రయోజకుడివి అని తెలీ లేదోయ్ సుందరం!" అంటూ తప్పంతా సుందరం మీదికినెట్టి 'ముష్టి' వంద రూపాయలను పది లంగా జేబులో దాచుకున్నాడు! ★

